# కర్నూలు । నంద్యాల వార్త

20 ఫిబ్రవరి , 2024 | మంగళవారం | పేజీలు 4


## నేను గెలిచాక సమస్యలన్ని పరిష్కరిస్తా : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
తాను గెలిచిన వెంటనే కర్నూలులోని సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 12వ వార్డులోని సిటిరోస్ హోటల్ వద్ద గేరిలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. వీధుల్లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు వివరించారు. ఈప్రభుత్వం లో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని చెప్పారు. సంక్షేమ పథకాలు పేరుతో డబ్బులు ఇచ్చి నిత్యావసర సరుకుల ధరలు పన్నులు, కరెంటు బిల్లుల రూపంలో ప్రజలపై భారం మోపారని వివరించారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు రాకుండా చుసుకుంటామని కర్నూలులో అర్హులందరికి పెన్షన్లు, ఇళ్ళపట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని టీజీ భరత్ హామి ఇచ్చారు. వార్డులో పరిశు భ్రత లేదని దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తాను గెలిచిన తరువాత ఈపరిస్థితి పూర్తిగా మార్చి ప్రజలకు మంచి పాలన అందిస్తానని పేర్కొన్నారు. కర్నూలుకు పరిశ్రములు తీసుకువచ్చి చదువుకున్న యువతకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేలా కృషిచేస్తానన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిఏ రాష్టానికి మంచి రోజులు వస్తాయన్నారు. తనపై నమ్మకం పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో టిడిపి నేతలు తిరు పాల్‌బాబు, చిన్నమ్మ, తారనాధ్, ఈశ్వర్, పెంచలయ్య, పండు, శ్రీనివాస్,ఆనంద్, ఆర్జున్, అభిలాష్, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## శ్రీ బరక సంజీవరాయ సన్నిధిలో శ్రీ సీతారాముల
## కళ్యాణం... కమనీయ రథోత్సవం

**మిడుతూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;**
జై శ్రీరామ్అంటూ భక్తుల నినాదాలతో వేలాది మంది తరలిరాగా కొలిచేవారికి కొంగుబంగారం ఇంటి ఇలవేల్పు, శ్రీ బేతంచెర్ల బరక సంజీవరాయస్వామి సన్నిధిలో శ్రీ సీతారాముల కళ్యాణం, శ్రీబరక సంజీవరాయ రథోత్స వ కార్యక్రమం అంగరంగ వైభవంగా కమనీయంగా కనులవిందుగా సాగింది. మండలంలోని రోళ్లపాడు గ్రామ పరిసర ప్రాంతాల్లో కొలువైన శ్రీ బరక సంజీవరాయ దేవాలయ ఆవరణలో శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మధ్య మంత్రోచ్చరణలతో భక్తిశ్రద్దలతో కనులవిందుగా జరిగింది. అనంతరం సాయంత్రందేవాలయ ఆవ రణలో రథోత్స వంలో ఉత్స వమూర్తులు కొలువు దీరగా భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని ముందుకు కొద్దిదూరం లాగి తిరిగియధా స్థానానికి చేర్చారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేరెడ్డి మురళీరెడ్డి, సర్పంచ్ పేరెడి వెంకటరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, స్వామిరెడ్డి, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.





కాగా కర్నూలు జిల్లాకు చివరి నియోజకవర్గమైన మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అధిక శాతంగా బీసీ వర్గాలకు చెందిన వారు ఉండడం ముఖ్యంగా ఈ బీసీలలో ఎక్కువగా వాల్మీకులు ఉండడంతో ఈ నియోజకవర్గంలో వాల్మీకుల ఓట్లపై ఫోకస్ పెట్టినట్లు సమాచారం.. దీంతో ప్రస్తుత ఇంచార్జికి కాకుండా వాల్మీకులకు టిక్కెట్ దక్కె అవకాశం కనిపిస్తున్నట్లు తెలుస్తోంది.. జిల్లాలో పరిశీలిస్తే ఎమ్మిగనూరు నియోజకవర్గంకు సంబందించి వైకాపా తరుపున చేనేత రంగానికి చెందిన బుట్ట రేణుకను తెరపైకి తీసుకురావడంతో గతంలో టీడీపీ తరుపున గెలిచిన బివి నాగేశ్వరరెడ్డికి కాకుండా అదే చేనేత రంగంలోని మాచాని కుటుంబానికి చెందిన వ్యక్తిపై దృష్టి పెట్టినట్లు సమాచారం.. దీంతో బివి సైకిల్‌కు రిపేర్ వచ్చినట్లు తెలుస్తోంది.. ఇక ఆదోని విషయానికొస్తే.. ఇక్కడ గతంలో నుండి సైకిల్‌పైనే సవారి చేస్తున్న మీనాక్షినాయుడు ఈ సారి టికెట్‌కు మొగ్గు చూపుతున్నాడు.. అయితే ఇదే కోవలో గుడిసెకృష్ణమ్మ, ఉమ్మి సలీమ్‌తో పాటు నూర్ అహ్మద్, మదిరి భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు కూడా సైకిల్‌పై సవారి చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది.. గతంలో నుండి ఆలూరులో చురుకుగా పార్టీ పనుల్లో ముందుకు వెళ్తున్న కోట్ల సుజాతమ్మకు కాకుండా వైకుంఠం కుటుంబానికి అవకాశం రావచ్చోనని ఊహాగానాలు వినిపిస్తున్నాయి..దీంతో కోట్ల సుజాతమ్మకు కాకుండా వారి ఇంట్లో ఒక్కరికి మాత్రమే టీడీపీ టికెట్‌ను పరిమితి చేస్తుండడంతో డోన్ నుండి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి బరిలోకి దిగే అవకాశం ఉంది.. దీంతో ఆలూరు నియోజకవర్గంలో కోట్ల కుటుంబానికి సైకిల్ దక్కదని తెలుస్తోంది..


• వివరాలు 2లో


తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పార్టీని ప్రక్షాళన చేసే దిశగా అడుగు వేస్తున్నాడు.. ఇందులో భాగంగానే సైకిల్‌కి రిపేర్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది..కర్నూలు జిల్లాలోని 7 నియోజక వర్గాలపై ప్రత్యేక దృష్టి సారించిట్లు సమాచారం.. గెలుపు గుర్రాలు ఎవరో..సైకిల్‌ను విడిచిపోని వారు ఎవరో.. తెలుసుకునేందుకు గుట్టుగా సర్వేలు చేయించినట్లు తెలుస్తోంది..



## జిల్లాలో.. సైకిల్ రిపేర్..!

- జిల్లాలో టీడీపీ ప్రక్షాళన చేసే పనిలో అధినేత..
- ఎమ్మిగనూరులో మాచాని కుటుంబంపై ప్రత్యేక దృష్టి..
- మంత్రాలయంలో వాల్మీకి ఓట్లపై ఫోకస్..

**కోసిగి, ప్రభాతవార్త :**

## రాష్ట్రపతి ద్రౌపదీముర్మును కలిసిన టీజీ వెంకటేష్

**: సంసద్ మహారత్న అవార్డుతో అభినందించిన ప్రెసిడెంట్**



**కర్నూలు, ఫిభ్రవరి 19, ప్రభాతవార్త :**
న్యూఢిల్లీలో ఈనెల 17వ తేదీ న్యూ మహా రాష్ట్ర సదన్‌లో జరిగిన కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులుగా ఉన్న సమయంలో ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా చేసిన అత్యుత్తమ కృషికి గాను.... సంసద్ మహారత్న అవార్డు అందుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదిముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌కు సంసద్ మహారత్న అవార్డు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. 2019 నుంచి 2022 వరకు ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా అత్యుత్తమ సేవలు అందించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్కు ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ అనే సంస్థ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ చేతుల మీదుగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అందుకున్న విషయం తెలిసిందే . ఈ నేపథ్యంలో రాజ్యసభ మాజీ సభ్యులు వెంకటేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసి ఆమె అభినందనలు, ప్రశంసలు అందుకున్నారు

## కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయండి

**- కలెక్టర్ డా.జి.సృజన**




2లో


**కర్నూలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**
రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్ లు, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా జిల్లా ఎస్పీ తో కలిసి జిల్లా కలెక్టర్ లైబ్రరీ బ్లాక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

## స్పందన సమస్యలు సత్వరమే పరిష్కరించండి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:**
స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఆర్జీలకు సత్వరమే పరిష్కారం చూపేలా ప్రతే ్యక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటీనరీహాల్‌లో స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్ట రుతో పాటు డిఆర్వో పద్మజ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను స్వీకరించారు. ఈసందర ్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి సత్వరమే పరిష్కారం చూపేందుకు అధికారులు శ్రద్ద తీసుకోవాలని ఆదేశించారు. స్పందన సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు ఏ ఒక్క ధరఖాస్తు రీఒపెన్ కాకుండా చూసుకోవాలన్నారు. స్వీకరించిన ధరఖాస్తులు బియాండ్ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా గడువులోగ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు నంద్యాల పట్టణం దేవనగర్‌కు చెందిన ప్రియాంక 2022-23లో లా పూర్తిచేసి ప్రస్తుతం ప్రాక్టీస్ చేస్తున్నానని జగనన్న లా నేస్తంకు అప్లయి చేస్తే మున్సి పల్ అధికారులు అప్రూవల్ చేశారు. కానీ నాకు ఇంతవరకు జగనన్న లా నేస్తం ఆర్థిక లబ్ది అందలేదని లబ్దిపొందేలా చేయగలరని కోరుతూ కలెక్టరుక ధరఖాస్తు చేసుకున్నారు. గోస్పాడు మండలం కానాలపల్లి గ్రామస్థురాలు ప్రవీణ తనకు తల్లిదండ్రులు లేరని భర్త కూడ వికలాంగుడని ఇద్దరు పిల్లల సంతానంతో కుటుంబ పోషణ చాల కష్టంగా ఉందని తాను డిప్లొమో ఇన్ అనస్థిషియా టెక్నిషియన్ పూర్తిచేశారని తనకు శిశుసంక్షేమశాఖలో పారా మెడికల్ పర్స నల్ పోస్టు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు సమర్పించుకున్నారు. మిడుతూరు మండల రోళ్ళపాడు గ్రామ కాపురస్థురాలు శ్రీదేవి తాను 2002లో సర్వేనం.44లో 3.63 ఎకరాలు పొలం డి పట్టా పొందాను కానీ ఇంత వరకు అన్‌లైన్‌లో పట్టాదారు పాసు పుస్తకాలు రాలేదని నాపేరుమీద వచ్చేలా చేయమని జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 160 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు ఆర్జీలు సమర్పించుకున్నారు. ఈ సమస్యలన్ని వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు అదేశాలు జారీచేశారు.




## ర్యాగింగ్‌కు విద్యార్థి.. మృతి..?

- : రాజకీయ నాయకుల మధ్యవర్తిత్వంతో కేసు పక్కదారి
- : ఎస్సార్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్యపై భిన్న కోణాలు
- : జిల్లా అధికారులు సమగ్ర దర్యాప్తు చేయించాలంటున్న విద్యార్థి సంఘాలు

ర్యాగింగ్ భూతానికి ఒక విద్యార్థి బలయినట్లు తెలుస్తోంది. ర్యాగింగ్ జరిగిన కళాశాలలో ఇంకా ఎందరు విద్యార్థులు ఆ ర్యాగింగ్‌కు బలవుతారో చెప్పలేని పరిస్థితి. సాధారణ ర్యాగింగ్ జరిగితేనే రాష్ట్ర స్థాయి అధికారులు విచారణకు రావడం... అవగాహనా కార్యాక్రమాలు నిర్వహించడం... సంబంధిత కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం చేస్తారు. ఇక పోలీసు కేసు పరంగా ర్యాగింగ్‌కు సంబంధించిన ప్రత్యేక సెక్షన్‌ల మేరకు కేసు నమోదు చేసి... ర్యాగింగ్ చేయాలంటేనే భయం కలిగేలాగా చేస్తారు. అయితే ఇక్కడ ర్యాగింగ్ అన్న మాటే బయటకు రాకుండా... సదరు కాలేజీ యాజమాన్యం, కొందరు అధికారులు పని చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.

**కర్నూలు, ప్రభాతవార్త :**
కర్నూలు నగర శివారులోని ఎస్సా ర్ కళాశాలలో జూనియర్ ఎంపీసీ చదువుతున్న ఇర్ఫాన్ అనే విద్యార్థి శనివారం ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయంపై తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారికి ర్యాగింగ్ చంఢాలం తెలియదు కావున... ఫీజు విషయంలో వేధించడంతో తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. అయితే కళాశాలలో కేవలం రూ.5 వేల ఫీజు మాత్రమే బకాయి ఉందని ప్రిన్సిపల్ చెబుతున్నారు. ఆ ఫీజు చెల్లించాలని 10 రోజుల క్రితం అడిగారట. కావున ఫీజు విషయంలో పెద్దగా వేధింపులు లేవని తెలుస్తోంది. మరి విద్యార్థి ఆత్మహత్య చేసుకునే స్థాయి సమస్య అక ్కడ ఏముంది..? అదే ర్యాగింగ్ భూతమని తెలుస్తోంది. సదరు విద్యార్థిని సీనియర్లు పర్స నల్ విషయాలపై కామెంట్ చేసినట్లు.. వేధించినట్లు.. చివరకు బాత్రూం గోడలపై, హస్టల్ గదుల గోడలపై అసభ్యకర చిత్రాలు గీసీ ఆ విద్యార్థిని...


2లో


## ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం - మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి గడిచిన 58నెలలు నిరంకుశ పాలన చేసి సిద్ధం అంటూ సభలు పెడుతున్నరన్నారు. ఈ మేరకు వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి ప్రజలు కూడా కసితో సంసిద్దంగా ఉన్నారన్నారు. అలాగే ఎవరిది అభివృద్ధి పాలననో, ఎవరిది విధ్వంస పాలననో ప్రజలకు బాగా తెలుసునన్నారు. జగన్ నీ బూటకపు ప్రసంగాలు కాదు, దమ్ముంటే రాష్ట్రాన్ని ఎవరు అభివృద్ధి చేశారో వైకాపా నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. జగన్‌రెడ్డి సిద్ధమని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెబుతున్నరన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక ఛాన్స్ జగన్‌కు రాజకీయంగా చివరి ఛాన్స్ అవుతుందన్నారు. అందుకనే ఓటమి భయంతో బదిలీలంటూ 77మందిని జగన్ మడత పెట్టారన్నారు. మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడతపెడతారని ఆయన అన్నారు. సభ నిజంగా సక్సెస్ అయి ఉంటే జగన్‌రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బంది పై ఫ్రస్టేషన్‌తో దాడులు ఎందుకు శారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా తేదేపా తెచ్చిన 125 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశాడన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్షల కోట్ల రూపాయలను ఈ జగన్‌రెడ్డి దారి మళ్లించారన్నారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్‌ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగభృతి, 1.50లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు, కుంకుమ, చంద్రన్నబీమా, అమరావతిలో రూ.16లక్షల కోట్ల పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలు, పోలవరం ప్రాజెక్టు గుర్తుకు వస్తాయన్నారు. అదే విధంగా జగన్‌రెడ్డి పేరు చెబితే బాబాయి పై గొడ్డలివేటు, కోడికత్తి శ్రీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్‌ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకు వస్తాయన్నారు. అంతేకాకుండా జగన్ పేరు చెబితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింస రాజకీయాలు గుర్తుకు వస్తాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి గ్రామ ఐక్య సంఘం బుక్ కీపర్‌పై పోలీసులకు ఫిర్యాదు

**- రూ.18.49లక్షలు గోలుమాలు**

**నందికొట్కూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాగటూరు గ్రామానికి సరస్వతి గ్రామ ఐక్య సంఘంలో రూ.18.49 లక్షలు గోలుమాల్ జరిగినట్లుగా పొదుపు మహిళలు సోమవారం పోలీసులను ఆశ్రయించారు. మొత్తం గ్రామంలో 32 గ్రూపులకు చెందిన (ఎస్సీ,ఎస్టీ) మహిళలకు ప్రభుత్వం ఇచ్చే స్త్రీనిధి, ఉన్నతి ఋణాలు మాకు సంభంధంలేకుండానే బుక్ కీపర్ విజయనిర్మల, ఆమె భర్త పుల్లంరాజు, మా గ్రూప్ లీడర్ల, సభ్యుల సంతకాలు లేకుండ నకిల సంతకాలు చేసి 16 గ్రూపుల లోని పొదుపు మహిళల సొమ్ము రూ.18.49 లక్షలు డబ్బును ఎవరికి తెలియకుండా స్వాహా చేశారని ముందుగా వెలుగు కార్యాలయం వద్ద ధర్నా చేశి అనంతరం పోలీసులను ఆశ్రయించారు. రెండు సంవత్స రాలుగా మేము తీసుకోని ఋణాలకు ఇప్పటి వరకు డబ్బులు చెల్లిస్తున్నామనివారు వాపోయారు. వై.యస్.ఆర్. ఆసరా సొమ్ము కోసం బ్యాంకు వెళ్ళగా ఈ బాగోతం బయట పడిందని వారు తెలిపారు, ఇందులో ఎవరి పాత్ర ఎంత ఉందో విచారించి దోషులను పట్టుకోవాలని పొదుపు మహిళలు లలితమ్మ, రాజమ్మ, రాదమ్మ డిమాండ్ చేశారు.



## ఎస్‌బిఐ లోగోతో మోసం

**- వినియోగదారులు బహుపరాక్**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మితిమీరిపోతున్నారు. ఒకసంఘటన జరిగితే దానిని దాచిపెట్టి మరో సంఘటన ద్వారా మోసపుచ్చుతూ వేలాది రూపాయలు స్వాహాచేస్తున్న సంఘటనలున్నాయి. పోలీస్‌శాఖ వారు బ్యాంకు సిబ్బంది ఎన్ని జాగ్రత్తలు పాటించమని చెప్పినా వినియోగదారులు మోసపోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఇటీవల ఓ పెన్షన్ దారుడు స్టేట్‌బ్యాంకు లోగో అని మోసపోయి వేలరూపాయలు పొగొట్టుకున్న సంఘటన నంద్యాల జిల్లాలో చోటుచేసుకుంది. స్టేట్ బ్యాంకు ఒక గ్రూప్ క్రియేట్ చేసి దానిలో మిమ్ములను యాడ్‌చేసినట్లుగా ఒక గ్రూప్ మీ వాట్సా ప్‌లో కనిపిస్తోంది ఆ గ్రూప్‌లో స్టేట్‌బ్యాంకు లోగో కూడ కనిపిస్తుంది. దానిలో మీకు రివార్డు పాయింట్లు 750 పాయిట్లు ఉన్నాయని వాటిని క్లెయిమ్ చేసుకుంటే మీకు రూ.7500లు నగదు జమచేస్తామని అందుకు కింద లింక్ నొక్కమని చెబుతారు. పొరపాటున ఆ లింక్‌ను నొక్కితే మీ బ్యాంకులో ఉన్న సొమ్మంతా సైబర్ నేరగాడు దోచుకుంటారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇవి స్టేట్‌బ్యాంకు మేసెజ్ అని స్టేట్‌బ్యాంకు లోగోతో ఉన్న అపోహపడి ఏవరు లింక్ నొక్కవద్దని స్టేట్‌బ్యాంకు వారు అలాంటి లింక్‌లను ఎన్నటికి పంపదని నంద్యాల ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ తెలిపారు. ఏవరైనా అటువంటి గ్రూప్‌లు మీ ఫోన్‌లో ఉంటే వెంటనే డిలిట్ చేయాలని ఆయన కోరారు.

## పరీక్షలు మాల్‌ప్రాక్టిస్ లేకుండా పకడ్బందిగా నిర్వహించండి..

**- ప్రశ్నపత్రం పంపిణిలో నిబంధనలు పాటించండి : జిల్లా కలెక్టరు**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
పదవ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టిస్ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏరా ్వట్లపై ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని జిల్లాలో ప్రధమ, ద్వితీయ సంవత్స రాలకు సంబంధించి 52 పరీక్షా కే ంద్రాల్లో 28,402 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. పదవతరగతి పరీక్షలు మార్చి 18 నుంచి 30వ తేది వరకు జరుగుతాయని ఈపరీక్షలకు సంబంధించి 134 పరీక్షా కేంద్రాల్లో 30,242 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. కొలిమిగుండ్ల, సంజామల గడివేముల, రుద్రవరం, శిరివెళ్ల నందికోట్కూరు తదితర సమసా ్యత్మక పరీక్ష కేంద్రాల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేయాలని 144 సెక్షన్ అమలుచేయడంతో ఫ్లయింగ్‌స్క్వాడ్‌లకు రెవిన్యూ అధికారులను నియమించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్వో సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుద్ధ్యంతో పాటు తాగునీటి వసతి అత్యవసర మందులను ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను సిద్దంగా ఉంచాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.రాగిరి వెంకటరమణను అదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండేలా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అన్నిరూట్లలో ఆర్టీసి బస్సులు నడపాలని అధికారులను అదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలనా ్నరు. పరీక్షలు ముగిసిన తరువాత సమాధాన పత్రాలను పార్స ల్ ద్వారా పంపిణి చేసేందుకు సమయాన్ని కేటాయించాలని పోస్టల్ అధికారులను అదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎ పద్మజ, జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్‌నాయక్, ఏఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సైకిల్ రిపేర్..

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇక కర్నూలులో సైకిల్ కూడా రిపేర్ చేసే పనిలో అధినేత ఉన్నట్లు తెలుస్తోంది.. గతంలో నుండి చురుకుగా దుసుకెళ్తున్న టీజీ భరత్‌ను సైకిల్‌పై ఎక్కించుకునేందుకు అధినేత ఉన్నట్లు తెలుస్తోంది..అలాగే పత్తికొండకు సంబందించి కేయి కుటుంబంలోని శ్యాంబాబుకు సైకిల్ అందించే అవకాశాలు కనిపిస్తున్నాయి.. ఇప్పటి వరకు తమ నియోజకవర్గంలో తామే పెత్తందారులమని నిశ్చింతగా ఊపిరి తీసుకున్న నాయకుల గుండెల్లో ప్రస్తుతం అలజడి రేగింది. తమకు పోటీ చేయటానికి అవసరమైన టికెట్ లభిస్తుందా.. లేదా.. ఇదే మీమాంసలో మాజీలు, ఇంచార్జీలు తల్లడిల్లి పోతున్నారు.. ఏ రోజు, ఏ క్షణంలో తమ అధినేత ఏ నిర్ణయం తీసుకుంటారోనని అంచనా వేయలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు..సీట్ల గల్లంతుతో ఇంచార్జీలు తిరుగుబాటు బావుటా వేసేందుకు సిద్ధమవుతున్నారు..ఏది ఏమైనప్పటికి టీడీపీలో సైకిల్ రిపేర్ చేసేందుకు అధినేత చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.. ఏది ఏమైనా కర్నూలు జిల్లాపై టీడీపీ అధినేత ప్రత్యేక దృష్టి సారించి గెలుపే లక్ష్యంగా పనిచేసే వారికే సైకిల్ బెల్ కొట్టేందుకు అవకాశం కల్పించే సూచనలు కనిపిస్తున్నాయి..

## కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయండి

**(మొదటి పేజీ తరువాయి ) :** రాయలసీమ యూనివర్సిటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ లు, రిసెప్షన్ సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో ఇంజనీరింగ్ బ్లాక్‌లో 4 నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో 2 నియోజకవర్గాలకు ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, మిగిలిన 2 నియోజకవర్గాలైన పత్తికొండ, మంత్రాలయాలకు స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ లు ఆడిటోరియం కి బదులుగా లైబ్రరీ బ్లాక్ లో ఏర్పాటు చేయనున్నామన్నారు. మొదటి అంతస్తులో మంత్రాలయం, మూడవ అంతస్తులో పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అంకన్న, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, రాయలసీమ యూనివర్సిటీ లైబ్రేరియన్ నాగభూషణం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా..

**– ప్రజాసేవకు అంకితమవుతా..: టిడిపి నాయకులు ఎల్లార్తి మల్లికార్జున**



**దేవనకొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** టిడిపి అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు నియోజకవర్గం నుండి టిడిపి పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దేవనకొండకు విచ్చేసిన ఎల్లార్తి మల్లికార్జున ముందుగా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,వాల్మీకి మహర్షి,ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అలాగే స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికార వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలకే పరిమితమైందని గ్రామాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజాసేవలో ముందుంటానన్నారు. రాష్ట్రంలోని అధికార వైసిపి ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజలపై నిత్యావసర,డీజిల్,పెట్రోల్,బస్ చార్జీలు పెంచి అదనపు భారం మోపిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని కరువు మండలాలు ప్రకటించినప్పటికీ ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందించలేకపోయిందన్నారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలంటే టిడిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని మండల ప్రజలను కోరారు. టిడిపి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి టిడిపి బలోపేతానికి తనవంతు పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిమ్మప్ప,అంజి, ఈరన్న,భీమ,చంద్ర,రవి, మోహన్,శేఖర్,నవీన్,ప్రకాష్ తదితరులున్నారు.

## ర్యాగింగ్‌కు విద్యార్థి.. మృతి..?

**(మొదటి పేజీ తరువాయి ) :** వేధించినట్లు తెలుస్తోంది. అంతే కాక సదరు విద్యార్థి చనిపోయే ముందు కూడా తన మృతికి గల కారణాలను గోడపై వ్రాసినట్లు విన్పిస్తోంది. కొన్ని రోజులుగా కళాశాల నిర్వాహకులు ముఖ్యంగా హాస్టల్ నిర్వాహకులు ఈ విషయాన్ని పట్టి ంచుకోలేదా... తెలిసినా కూడా పెద్దగా స్పందించలేదా... స్పందించి ఉంటే ఒక విద్యార్థి ప్రాణం నిలబడి ఉండేది. కాగా పోలీసులు నమోదు చేసిన కేసులో ర్యాగింగ్ అనే మాట లేకపోవడం గమనార్హం. కాలేజీ యాజమాన్యానికి మద్దతుగా రాజకీయ నాయకులు మధ్యవర్తిత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు సైతం ర్యాగింగ్ విషయాన్ని రిమాండ్ రిపోర్టులో పొందుపరచలేదనే ఆరోపణలున్నాయి. సాధారణంగా ఫిర్యాదు వస్తే గుడ్డిగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయరు. అసలా ఫిర్యాదు నిజమా కాదా అని చెక్ చేసుకుని ఆపై సదరు విషయంపై విచారణ చేసి కేసు నమోదు చేస్తారు. కాని ఇక్కడ మృతి చెందిన విద్యార్థి ఫీజు కేవలం రూ.5 వేలు మాత్రమే పెండింగ్ ఉందని ప్రిన్సిపాల్ చెబుతున్నాడు. రూ.5 వేల ఫీజు కోసం ఆత్మహత్య చేసుకునే స్థాయిలో వేధిస్తారా అని పోలీసులు చెక్ చేసుకుని ఉంటారని అనిపిస్తోంది. మరి అసలు కారణం వెలికితీయాలని కూడా పోలీసులు ప్రయత్నించే ఉంటారు. కాని ఎఫ్ఐఆర్‌లో మాత్రం ఫీజు కోసం వేధించారని పేర్కొన్నారు. అది ఒక కారణం మాత్రమేనని అసలు బలమైన కారణం మరోకటుందని పోలీసులు ఇంకా గుర్తించలేదా..? కాగా పోలీసులకు తెలియకపోయినా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు తెలుసుకుని కళాశాలలో ర్యాగింగ్‌పై విచారణ చేపట్టారు.

ఇర్ఫాన్ హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయాడు. ప్రాణం పోయిందనుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ప్రాణం ఉందనుకుంటే 108కు కాల్ చేయాలి. ఇక్కడ రెండు చేయలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయకుండా మృతదేహాన్ని తమ కళాశాల వాహనంలో జనరల్ ఆస్పత్రికి తరలించారు. కాగా మృతదేహం ఫ్యాన్‌కు వేలాడుతుండగానే పోలీసులకు సమాచారం ఇస్తే ఆధారాలు అలాగే ఉండిపోతాయని భయంతో పోలీసులకు సమాచారం ఇవ్వకుండా అప్పటికప్పుడు సదరు విద్యార్థికి సంబంధించిన ఆధారాలు అన్ని మాయం చేశారని విమర్శలున్నాయి. అంతేగాక తోటి విద్యార్థులను సైతం ఎలాంటి సమాచారం బయటకు ఇచ్చినా కేసులో ఇరుక్కుంటారని బెదిరించినట్లు సమాచారం. ఆ కేసులో ర్యాగింగ్ జరిగిందనడం బహిరంగ రహస్యం. ఇర్ఫాన్ సీనియర్ విద్యార్థులలో ఒకరితో చనువుగా ఉండంతో ఆ ఇద్దరి మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని వక్రీకరించి ర్యాగింగ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో తన పరువు మర్యాద పోతున్నాయని భయంతో ఇర్ఫాన్ ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా సదరు కళాశాలలో జరుగుతున్న ర్యాగింగ్ ఇప్పటికి ఒక విద్యార్థిని బలితీసుకుంది. ఇంకా ఎంతమంది విద్యార్థులను బలి తీసుకుంటుందో అనే భయం విద్యార్థి సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. కావున పూర్తి స్థాయి విచారణ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు

వివరణ.... ఇర్ఫాన్ మృతికి సంబంధించి కళాశాల ప్రిన్సిపల్ వెంకటరాముడును ప్రభాతవార్త వివరణ కోరగా... ఇర్ఫాన్ మృతికి సంబంధించి ఎలాంటి వివాదాలు లేవని ఆయన తెలిపారు. ఫీజు కట్టలేదని విషయం కూడా అబద్ధం అన్నారు. ఆ అబ్బాయి రూ.78,000 ఫీజు కట్టాల్సి ఉండగా... అందులో కేవలం రూ.5,000 మాత్రమే పెండింగ్ ఉందన్నారు. తమ కళాశాలలో ర్యాగింగ్ జరుగలేదన్నారు. కళాశాలలో విద్యార్థుల మధ్య ఉన్న సంబంధాల మేరకు ర్యాగింగ్ జరిగిందనే విషయాన్ని ఆయన ఖండించారు.

వివరణ.... విద్యార్థి మృతికి సంబంధించి కర్నూలు తాలూకా ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... ఇర్ఫాన్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. సెక్షన్ 306 మేరకు అభియోగాలు నమోదు చేశామని అన్నారు. కాగా కళాశాల హాస్టల్‌లో విద్యార్థి మృతికి సంబంధించి ఎలాంటి వాంగ్మూలం కానీ ఇతర ఆధారాలు కానీ తమ దృష్టికి రాలేదన్నారు. ర్యాగింగ్‌కి సంబంధించి రూమర్స్ ఉన్నాయి.. కానీ ఆధారాలు లభించలేదన్నారు. ఈ కేసులో విచారణ ఇంకా కొనసాగుతుందని విచారణ పూర్తయ్యేలోపు లభించిన ఆధారాల మేరకు కోర్టుకు నివేదిక ఇస్తామని వివరించారు..

## ఫోటోగ్రాఫర్ దాడి దుర్మార్గం

**– టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు**

**చాగలమర్రి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో విధి నిర్వహణలో భాగంగా పనిచేస్తున్న అనంతపురం జిల్లా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసీపీ అల్లరిమూకలు దాడి చేయడం దుర్మార్గపు చర్య అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా పేర్కొన్నారు.ఫోటోగ్రాఫర్ పై దాడికి నిరసనగా చాగలమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద నల్లరిబ్బన్లతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికా విలేకరులకు స్వేచ్ఛ ఉంటుందని ఆ స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికిలేదన్నారు.తప్పొప్పులను ఎత్తి చూపుతూ పనిచేస్తూ ఉన్నవారి పై ఇలా బరితెగించి దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఏ రాజకీయ పార్టీ నాయకుడైనా వారి వద్దకు వెళ్లి వారి సమాచారం సేకరించి వార్తలుగా మలుస్తూ మనకు వ్యతిరేకంగా రాసినప్పుడు దాడులు చేయడం మంచిగా రాసినప్పుడు మెచ్చుకోవడం మంచి పద్ధతికాదని ఆయన హితవు పలికారు.రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్‌ల పై జరుగుతున్న దాడులను ఆపాలని ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ రామసుబ్బయ్య,కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,గుత్తి నరసింహులు,అనిఫ్,మౌలాలి,జెట్టి నాగరాజు,ముల్లా అజీమ్,కసినేని ఓబులేసు,రమేష్, షబూల్ మొహిద్దీన్,బీసీ సంఘం నాయకులు రామతీర్థం,టైలర్ బాషా,భాస్కర్‌రెడ్డి,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**గోనెగండ్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో సోమవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఆయన హిందుధర్మం కోసం చేసిన సేవలను కొనియాడారు.హిందు ధర్మాన్ని దేశమంత ఏకతాటిపై తీసుకువచ్చేందుకు ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు.ప్రతి హిందువుకు ఆయన ఆదర్శప్రయుడన్నారు. ఆయన తల్లిదండ్రులు పెద్దలపై చూపిన గౌరవాన్ని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ పురవీదుల గుండా శివాజీ చిత్రపటంతో ఊరేగింపు చేపట్టారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు గద్వాల రవికుమార్,మహేష్,మునిస్వామిగౌడ్,ఆదోని పెద్దశంకర్,బజారి,కాకి రమేష్,యశ్వంత్,శంకర్,శివాజీసేవా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం పాలన ఎక్కడా..?

**– జర్నలిస్టు దాడికి నిరసనగా ప్రతిఘటించిన విపక్షాలు**

**కోడుమూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పాలన ఎక్కడా నడుస్తుందని కోడుమూరు విపక్షాలు ప్రశ్నించాయి. అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో జరిగిన సిద్ధం సభలో జర్నలిష్ట ఫోటో గ్రాఫర్ క్రిష్ణపై జరిపిన దాడికి నిరసనగా మంగళవారం కోడుమూరులో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర గంట సేపు జరిగిన నిరసన కార్యక్రమంలో స్థానిక పాత్రికేయుల సంఘం ప్రతినిధులు, తెలుగుదేశం,సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన నిరసనలో విపక్షాల పార్టీల నాయకులు బి.గోపాల్‌నాయుడు,ఇ.రవీంద్రగౌడ్, సిపిఐ నాయకులు రాజు,క్రిష్ణ,శేషు,రంగస్వామిలు వైసీపీ మూకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పాలన సాగించడం లేదన్నారు. ప్రజల చేత ఎన్నికోబడిన వైసీపీ ప్రభుత్వం నేడు రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తే ప్రజలంతా హరి ్షస్తారని, నిజంగా వైసీపీ పాలన బాగుంది అనుకుంటే ఆ పార్టీ నేడు ఎందుకు బయబడుతోందన్నారు. ప్రజా పాలనపై సాగించే బహిరంగ సభలకు రావడానికి అందరికి హక్కు ఉంటుందని, ఇలాంటి హక్కులను కాలరాస్తే ఇలాంటి పాలన చేస్తే ఆ పాలన పాలగాళ్ల రాజ్యంగా మారుతుందన్నారు. ఇలాంటి కుట్రపూరితమైన దాడులు, అక్రమకేసులకు బనాయిస్తే రాష్ట్ర ప్రజలంతా వైసీపీ విద్వంసక పాలనను చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సమాజానికి పత్రికలు నాలుగు స్థంబంలా పనిచేస్తాయని అంతటి కీలకమైన స్థానంలో పనిచేసే విలేఖరులపై దాడులు హేయమైన చర్య అన్నారు. రాష్ట్రం అంతటా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సభలకు ఏనాడు వైసీపి స్వంత పత్రికపై ఆంక్షలు విధించలేదన్నారు. అనంతరం స్థానిక పాత్రికేయులు వైకాపా మూకల దాడులకు దిగిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక రెవిన్యూ అధికారులకు వినతి ప త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ప్రతినిధులు నాగేం ద్ర,రాజు,శ్రీనివాసులు,సతీష్,రాజేష్, సోమేష్, ఫఫి,మహేష్,నాగరాజు,బాలక్రిష్ణ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగలా లంకాదహనం

**హొళగుంద,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** హొళగుందలో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన లంకాదహనం కార్యక్రమం అశేష జనవాహిని మద ్య కన్నులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బూస్నేని విరుపాక్షి,మండల కన్వినర్ షఫీవుల్లా,చిప్పగిరి వైకాపా నాయకులు మారయ్య,తోక వెంకటేష్,హనుమప్ప,ఎస్కె గిరి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,ఆలయ ధర్మకర్త రాజాపంపన్నగౌడ్,సిద్దార్థగౌడ్‌లు లంకాదహనాన్ని ప్రారంభించారు. అంతకుముందు శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో వైకాపా నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాజా పంపన్నగౌడ్ ఆలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త విరుపాక్షిని పూలమాల,శాలువాతో సన్మానించారు. అనంతరం వారు లంకాదహనాన్ని తిలకించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ శ్రీ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయ ఆవరణలో లంకాదహన కార్యక్రమం గంటపాటు జరిగింది. విచ్చేసిన భక్తులు ఆనందంలో మునిగితేలారు. ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు,హొళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడు,చిప్పగిరి,హలహర్వి ఎస్ఐలు భారీ పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రామకృష్ణ,దుర్గాప్రసాద్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తకనకదాసు విగ్రహ ప్రతిష్టాపన

**హొళగుంద,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో భక్తకనకదాసు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శశికళ కృష్ణమోహన్,ఆలూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జ వీరభద్రగౌడ్ తనయుడు గిరిమల్లేష్‌గౌడ్‌లు హాజరయ్యారు. గ్రామస్తులు వీరికి మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. భక్తకనకదాసు విగ్రహ ప్రతిష్టాపన చేయడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. భక్తకనకదాసు విగ్రహ ప్రతిష్టాపనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బొజ్జప్ప,బీరప్ప,చంద్ర,ఎస్కె గిరి,రవిస్వామి,మరిమల్ల,దర్గన్న తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్యశాలలపై చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** పట్టణంలోని దంత వైద్యశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు హనుమేష్,చిరంజీవి,వినోద్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రామలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని దంత వైద్యశాలలు ఎలాంటి పరిమిషన్లు లేకుండా నిర్వహిస్తున్నారన్నారు. దంత వైద్యశాలల నిర్వాహకులపై చర్యలు తీసుకోకుండ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న దంత వైద్యశాలలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్,రమేష్,ఉపేంద్ర,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో విద్యుత్ సరఫరలో మంగళవారం అంతరాయం ఉటుందని విద్యుత్‌శాఖ ఏడీ పురుషోత్తం, ఏఈ నాగభూషణంలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌కేడీ కాలనీలో రహదారి మరమ్మతుల పనుల్లో భాగంగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, ప్రభుత్వ మాతాశిశు ఆస్పత్రి ప్రాంతాల్లో ఉదయం 8;30 గంటల నుంచి 11;30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే ఇండోర్ సబ్‌స్టేషన్, 11కేవీ టీబీపీ ఫీడర్ మరమ్మతుల్లో భాగంగా ఎస్‌కేడీ కాలనీ ఆర్టీసీ కాలనీ, శివశంకర్‌నగర్, డీయస్పీ బంగ్లా, మహాత్మాగాంధీనగర్, కార్వాన్‌పేట ప్రాంతాల్లో ఉదయం 8;30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఆ ప్రాంత ప్రజలు గమనించి తమ సంస్థకు సహకరించాలని వారు కోరారు.

## ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులుగా సి.నాగరాజు ఎన్నిక

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;**

రాష్ట్రోపాధ్యాయ సంఘం 77వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఈనెల 17, 18వ తేదీల్లో జరిగింది. ఇక్కడ జరిగిన రాష్ట్ర కౌన్సిల్‌లో ఆదోని పట్టణ సీనియర్ నాయకులు సి.నాగరాజు, ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని ఎస్టీయూ ఆదోని నాయకులు మహాదేవప్ప, లోక్యానాయక్, వీరచంద్రయాదవ్, రమేష్‌నాయుడు, సుంకన్న సోమవారం తెలిపారు. ఈ మేరకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ రంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని చెప్పారు.

## మెషిన్‌లో పడి కార్మికుడు మృతి

**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో ఉన్న మారుతి ఇస్పాట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్(ఎంఐఈపిఎల్) ఫ్యాక్టరీలో ప్రమాదశాత్తు మెషిన్‌లో పడి ఓ కార్మికుడు మృతి చెందాడు.వివరాల మేరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం,గాజీపూర్ జిల్లా,గోషాపూర్ గ్రామానికి చెందిన అభిషేక్ రా(22) అనే కార్మికుడు మెషిన్ కన్వేయర్ వద్ద ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.విధి నిర్వహణలో భాగంగా ఆదివారం ప్రమాదవశాత్తు కన్వేయర్ బెల్ట్ తగిలి మెషిన్‌లోకి వెళ్లి మృతి చెందాడు.అయితే సోమవారం ఉదయం వరకు ఫ్యాక్టరీ యాజమాన్యం గమనించలేదు.సోమవారం ఉదయం కార్మికులు గమనించేలోపు అప్పటికే కార్మికుడు మృతి చెందాడు.ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తున ్న కార్మికులు ప్రాణాలకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఫ్యాక్టరీలో ధర్నా చేశారు.మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.10 లక్షలు పరిహారం ప్రకటించింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం పోలీసులు తెలిపారు.

## వైభవంగా నరసింహస్వామి గ్రామోత్సవం

**చాగలమర్రి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.స్థానిక లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయం ఆవరణం నుంచి సోమవారం సాయంత్రం గ్రామోత్సవాన్ని నిర్వహించారు.నరసింహస్వామి మాలాధారులు దాదాపు 50 మంది ప్రత్యేక పూజలు జరిపి గ్రామంలోని పురవీధుల గుండా మంగళవాయిద్యాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం ఆలయంలో భక్తులకు అల ్పహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొండయ్య,ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుత్తి నరసింహులు,మాజీ జెడ్పీటీసీ రామసుబ్బయ్య,ఉపాధ్యాయులు శేషాద్రి,గ్రామపెద్దలు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

**–గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి**

**గోనెగండ్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడతామని మేజర్ సర్పంచ్,టీడీపీ నాయకురాలు హైమావతి అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.40లక్షలతో గ్రామ మేజర్ సర్పంచ్ గ్రామంలో పలు వీదుల్లో సీసీ రోడ్డు,డ్రైనేజి పనులకు సోమవారం భూమిపూజా కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పలు వీదుల్లో సీసీరోడ్డు,డ్రైనేజి లేక ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని అయితే ఇన్ని రోజులు నిధుల లేని కారణంగా పనులు చేపట్టలేదని ఇక విడుదల అయిన నిధులతో గ్రామాభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామంలో తాగునీరు సమస్య రాకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఈవో సతీస్‌కుమార్,టీడీపీ నాయకులు టీన్ అధ్యక్షుడు రమేష్‌నాయుడు,అడ్వకేట్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,నూరఅహ్మద్,దరగల మాబు,భారతం రహంతుల్లా,కొత్తింటి ఫకృద్దిన్,తిరుపతయ్యనాయుడు,శ్రీధర్‌నాయుడు,ఐరన్‌బండ భాషా,వినోద్ పాల్గొన్నారు.

## కన్నులపండుగగా శ్రీ భద్రకాళి వీరభద్రస్వామి రథోత్సవం..

**పత్తికొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో శ్రీ భద్రకాళి వీరభద్రస్వామి రథోత్సవ వేడుకలు కన్నులపండుగలా జరిగాయి. సోమవారం ఉదయం స్వామి వారికి కళ్యాణోత్సవం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ భద్రకాళి వీరభద్రస్వామి రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అశేష భక్తజనం మధ్య రథోత్సవాన్ని ముందుకు లాగారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ రథోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ రథోత్సవంలో మహిళలు,చిన్నారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలకు జీఓలను విడుదల చేయాలి

**ఆదోని,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలకు జీఓలను విడుదల చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటమ్మ,ప్రాజెక్టు అధ్యక్షురాలు వరలక్ష్మి,పద్మలు అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్,హెల ్పర్స్ యూనియన్,సిఐటియు ఆద్వర్యంలో సోమవారం స్థానిక అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని సమ్మెకాలంలో ఇచ్చిన హామీలను జీఓల రూపంలో విడుదల చేయాలని ఎఫ్‌ఆర్ రద్దు చేయాలని సిడిపిఓ కార్యాలయ ఇంచార్జ్ శంకర్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42రోజుల పాటు అంగన్‌వాడీలు సమ్మె చేసి చర్చల ద్వారా ఒప్పందమైనటువంటి హామీలను జీఓల రూపంలో వెంటనే విడుదల చేయాలని అన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం నెలకి రూ.26వేలు పెంచాలని,అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్ ద్వారా వర్క్ చేయించాలని,రద్దు చేయాలని అన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీనాకుమారి,రిజ్వానా,సోమక్క,కరుణ,లలిత,సరోజ,రేణుక,గీత,వీరమ్మ పాల్గొన్నారు.

## దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః** ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ప్యాపిలిలో శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్‌హాల్ నందు కీ.శే. కలచట్ల వెంకటేష్, కీ.శే. డా.రామచంద్రుడు సంస్కరణ సభలో పాల్గొన్న పత్తికొండ టిడిపి ఇంచార్జీ కెయి శ్యాంబాబు, టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, డోన్ నియోజకవర్గ ఇంచార్జీ సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపీపీ ఆర్ రాఘవేంద్రలు పాల్గొని కలచట్ల వెంకటేష్, డా.రామచంద్రుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై హత్యయత్నం కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుగా తమ వృత్తి ధర్మంలో భాగంగా రాజకీయ బహిరంగసభలో పాల్గొంటుంటారు. జర్నలిజం వారి వృత్తి దాని రాజకీయ కోణంలో చూడడం సరికాదు. పనిచేసే ఉద్యోగులపై దాడిచేయడం ఏమాత్రం మంచిదికాదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, ప్యాపిలి మండల టిడిపి నాయకులు గండికోట రామసుబ్బయ్య, బేతంచెర్ల, డోన్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక

**చాగలమర్రి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిన ఎస్టీయు రాష్ట్ర ఎన్నికల్లో పగడాల శివశంకర్‌ను ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యూనియన్ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం శివశంకర్ తెలిపారు.ఎస్టీయు సంఘానికి తాను చేసిన సేవలను గుర్తించి ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడానికి కృషిచేసిన,సహకరించిన రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులకు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించినందుకు నిరంతరం ఎస్టీయు శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు రావాల్సిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకువస్తానన్నారు.

## ప్రభుత్వ పథకాల పంపిణీలో వాలంటీర్లదే కీలకపాత్ర

**– వాలంటీర్లకు పురస్కారాలు అందించిన వైసీపీ యువనేత కాటసాని**

**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రభుత్వ పథకాల పంపిణీలో గ్రామ వాలంటీర్లదే కీలకపాత్ర అని వైఎస్సార్‌సీపీ యువనేత,బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుళరెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో గ్రామ వాలంటీర్ల పురస్కారాల పంపిణీకి వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన ఇరువురు గ్రామ వాలంటీర్లకు సేవ వజ్ర,ఐదు మంది వాలంటీర్లకు సేవరత్న పురస్కారాలను ఆయన అందజేశారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయడం వల్లనే ఈ అరుదైన పురస్కారం లభించిందని వారికి అభినందనలు తెలిపారు.మరోవైపు మిగిలిన వాలంటీర్లకు సేవమిత్ర అవార్డులను అందజేశారు.కొలిమిగుండ్ల మండలంలో మొత్తం 280మంది గ్రామ వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక గ్రామ సచివాలయ,గ్రామ వాలంటీర్ల వ్యవస్థ అని కాటసాని ఓబుళరెడ్డి పేర్కొన్నారు.మరింత మంది వాలంటీర్లు అంకితభావంతో పనిచేసి మరిన్ని అవార్డులు అందుకోవడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లాయర్ మహేశ్వరరెడ్డి,నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి,అబ్దుల్లాపురం సర్పంచ్ నారాయణరెడ్డి,గొర్విమానుపల్లె సర్పంచ్ రామాంజనేయులు, గొర్విమానుపల్లె వైసీపీ యువనేత బోయ జగన్,పేరం సూర్యనారాయణరెడ్డి,కోటపాడు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**– ఏపీయూడబ్ల్యూజే నాయకులు**

**గడివేముల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** అనంతపురం జిల్లా రాప్తాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధం సభలో ముఖ్యమంత్రి సాక్షిగా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ శ్రేణులపై తక్షనమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జుననాయుడు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుడు ఎల్లసుబ్బయ్య డిమాండ్ చేశారు. సోమవారం గడివేములలోని కొత్త బస్టాండ్ సర్కిల్‌లో ఏపీయూడబ్ల్యూజే, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి టీడీపీ, సీపీఐ, ఇండియా ప్రజా బంధు పార్టీ మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఇండియా ప్రజాబంధు పార్టీ నంద్యాల పార్లమెంట్ కన్వీనర్ పల్లెనాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిస్వార్థంగా విలేకరులు పని చేస్తున్నారన్నారు. అలాంటి విలేకరులపై దాడి చేయడం అమానుషమన్నారు. రాజ్యాంగం మీడియాకు కొన్ని హక్కులను కల్పించిందని, వాటిని విచ్ఛిన్నం చేసేవిధంగా మీడియాపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. మీడియాపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు మహ్మద్ సలేహా, మస్తాన్, హరుణ్, ప్రసాద్, ముజీబ్, శ్రీధర్, చంద్రబాబు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్ట పరిహారం తక్షణమే రైతుల ఖాతాలకు జమచేయాలి

**దేవనకొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** పంటనష్ట పరిహారం తక్షణమే రైతుల ఖాతాలకు జమచేయాలని రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సిపిఐ,రైతు సంఘం ఆద్వర్యంలో రైతులతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సాగులో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పోరాటాల ఫలితంగా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారు కానీ నేటికీ నష్ట పరిహారం ఇవ్వాలన్న ఆలోచన కూడా పాలకవర్గం చేయకపోవడం చాలా అన్యాయమని ఆరోపించారు. జిల్లాలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా 24మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అయితే కరువు సహాయక చర్యలు చేపట్టకుండ రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వకుండ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీని కారణంగా రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట వేసి నష్టపోయిన ప్రతిరైతుకు పత్తి,వేరుశనగ,ఆముదం,కంది,జొన్న,కొర్ర ,సజ్జ పంటలకు ఎకరాకు రూ.40వేలు నష్ట పరిహారం,మిర్చి,ఉల్లి,ఉద్యానవన పంటలకు రూ.1లక్ష పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు అశ్వర్థామ,రైతుసంఘం మండల సీనియర్ నాయకులు గుడిమిరాళ్ల తిమ్మప్ప,భాషా,శ్రీనివాసులు,రంగస్వామి,ఈరన్న,మా భాష,విద్యార్థి,యువజన సంఘం నాయకులు మధు,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** రాప్తాడులో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం కార్యక్రమంలో న్యూస్ కవరేజ్‌కు వెళ్ళిన విలేఖరి కృష్ణ తో పాటు మరి కొంతమందిపై అధికార పార్టీకి చెందిన వారుదాడి చేసి విషక్షణారహితంగా కొట్టి తీవ్రంగా గాయరచారని వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక పటేల్ సెంటర్ నుండి జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష నాయకులు విలేకరిపై దాడి దుర్మార్గమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చూడాలని నినాదాలతో ర్యాలీ చేసి రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం తహసిల్దార్ దామోదర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె గౌరవ అధ్యక్షులు జి,రామాంజనేయులు, అధ్యక్షులు నగేష్, అర్గనైజింగ్ కార్యదర్శి ప్రదీప్,జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్, జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, గోపి, స్వామన్న, మల్లికార్జున,రహంతుల్లా, ఉమ్మర్‌బాష, శేషు, అబ్దుల్లా, నజీర్, భానుప్రకాష్‌రెడ్డి, సిపియం నాయకులు ఎం.నాగేశ్వరరావు, బెస్తరాజు, సిపిఐ పట్టణ అధ్యక్షుడు ఎం.శ్రీనువాసులు, రైతు సంఘం నాయకులు పి.వెంకటేశ్వర్లు, విద్యార్థి సంఘం నాయకులు అది, మహానంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన కోరికలు తీర్చేదే నిజమైన ప్రభుత్వం

**:- ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు**

**మద్దికెర,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** న్యాయమైన కోరికలు తీర్చేదే నిజమైన ప్రభుత్వం అని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మద్దికెరలో గత పదిరోజుల నుండి రిలేనిరాహార దీక్ష చేపడుతున్న వారికి మద్దతు తెలిపి శిబిరంలో కూర్చోవడం జరిగింది. తదనంతరం శిబిరం నుండి వందల మంది జనాభాతో ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రజక్‌వలికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు మాట్లాడుతూ న్యాయమైన కోరికలు తీర్చేదే నిజమైన ప్రభుత్వమని గతంలో ఈ గ్రామం ఎస్సి అట్రాసిటీ గ్రామం అయినందువల్ల 444-2/బి సర్వేనంబరు నందు గల భూమిని కేవలం ఎస్సిలకే కేటాయించాలని గత కొన్నేళ్ల నుండి కోరుతున్నప్పటికీ అధికారులు,పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో ఆ భూమిని కేవలం ఎస్సిలకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అయితే కేవలం ఒకరిద్దరు అధికారులు డబ్బులకు ఆశపడి అన్ని వర్గాలకు పంచాలనే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. వారిపై పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పీఎస్ నాయకురాలు గుంతకల్ జ్యోతి,జిల్లా అధ్యక్షుడు పారా రాఘవేంద్ర,జైభీమ్ మండల అధ్యక్షులు గద్దల శాంతరాజు,రత్నమయ్య,గద్దల అజయ్,గుత్తి జగన్నాథ్,సేకు,హుస్సేన్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సియం పత్రికా విలేఖరులకు క్షమాపణ చెప్పాలి



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా రాప్తాదులో నిర్వహించిన వైయస్ఆర్‌సిపీ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై దాడిచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేసినట్టుగానే ఉందని ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఈవిధంగా వైసీపీ నాయకులు విలేఖరులపై దాడులు చేయడం చాల బాధకరమని తక్షణమే ముఖ్యమంత్రి విలేఖరులకు క్షమాపణ చెప్పాలని ఆర్ఎండి ఫౌండేషన్ అనంతరత్నం డిమాండ్ చేశారు. ఈప్రకృతిలో మనుష్యులకు పంచభూతాలు ఎంత అవసరమో ఈసమాజానికి విలేఖరులు కూడ అంత అవసరం ప్రజలకు సమాజానికి ఎక్కడ అనా య్యయం న్యాయం జరిగే నిజ నిజాలు పబ్లిక్ చూపించడం విలేఖరుల చేసు వృత్తి. ఇటువంటి విలేఖరులపై దాడిచేయడం రాయలసీమ మాదిగ దండోర తీవ్రంగా ఖండిస్తుంది. దాడిచేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాయలసీమ మాదిగ దండోర విలేఖరుల పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## పాత్రికేయునిపై దాడి పిరికిపంద చర్య



**మంత్రాలయం, ఫి బ్రవరి 19, ప్రభాతవార్త:** ఆదివారం రాప్తాదులో జరిగిన సిఎం జగన్ సిద్ధం సభలో వైసిపి అల్లరి మూకలు పాత్రికేయునిపై దాడిచేయడం పిరికిపంద చర్య అని ఏపియుడబ్ల్యుజె తాలుకా అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి హుసేని, కోశాధికారి పఠాన్ సాబువలి, మండల అధ్యక్షులు భీమరాయలు అన్నారు. సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయునిపై దాడికి నిరసనగా స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా వార్త కవరేజ్‌కు వెళ్ళిన పాత్రికేయుడు శ్రీకృష్ణపై వైసిపి మూకలు విచక్షణా రహితంగా దాడిచేశారన్నారు. కాబట్టి ఇప్పటికైనా దాడికి పాల్పడిన గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ శ్రీధర్‌మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గోవిందు, సాగర్, సూర్యనారాయణ, రానోజీ, రఫిక్, రామస్వామి, నాగరాజు, శివరాం, బసప్ప, రాఘ వేంద్రగౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి అటవిక ఆరాచక పాలనకు నిదర్శనం



**నందికొట్కూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాప్తాదులో జరిగిన సిద్ధం సభలో ఎబియన్ కృష్ణపై జరిగినటువంటి దాడిని చూస్తే ఈ రాష్ట్రంలో రౌడీయిజం ఫ్యాక్షనిజం ఒక ఆరాచక పాలన కోపసాగుతుందనడానికి ఎలాంటి సందేహం లేదని నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు వార్తలు సేకరించేందుకు వెళ్ళిన ప్రతి మీడియా వ్యక్తిని ఈనాడు, ఆంధ్రజ్యోతి నా మరి అడిగి వారిపై దాడులు నిర్వహిస్తున్నారని, ప్రజా స్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉన్నటువంటి పాత్రికేయులపై ఇంత దారుణంగా ప్రవర్థించడం రైడీలా గుండాల రాజ్యానికి నిదర్శనమని, ముఖ్యమంత్రికి కూడ సొంత టీవీ, పేపరు పెట్టుకొని విలైకర్లను ఏర్పాటు చేసుకొని నడుపుతు ఇతర పేపర్ల విలేకర్లపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్యఅని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు సైతం జగన్ పాలన గురించి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు బనాయించి దాడులకు పాల్పడుతున్నారని, పత్రికలను, మీడియా వారి హాక్కులను కాపాడుకోవాలని, అ భాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని ఈ రాక్షస పాలనను అంతమొందించాలని ఇలాంటి దుర్మార్గమైన చర్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్యాన్ని, పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవలసిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్‌నాయుడు, కర్నాటి .శివారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రవిచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



**వెలుగోడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** స్తానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ అధ్యక్షతన పతాంజలిఫుడ్స్ లిమిటెడ్ సంస్థ వారు మండల రైతులకు అయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో అయిల్ ఫామ్ సాగులో యాజమాన్య పద్ధతులు మరియు మెలకువలు గురించి రైతులకు వివరించారు. ఏఓ మాట్లాడుతు మండల రైతులందరుపి, కిసాన్ లబ్ది కొరకు బ్యాంక్ అకౌంట్‌కు ఆధారు కచ్చితంగా లింక్ చేసుకోవాలని తెలిపారు. కోరమండల్ అగ్రానమిస్ట్ ప్రవీణ్‌కుమార్ నానో డిఏపి యొక్క ఆవశ్యకత, ఉపయోగాలపై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఫీల్డ్ అసిస్టెంట్లు మౌనిక, సూర్యతేజ, ఆర్.బి.కె.ఇన్‌చార్జీలు వెంకటశివరామకృష్ణ, అఫ్సర్, లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## విలేకర్లపై దాడులు చేయడం దారుణం



**ఆలూరు, ఫిబ్రవరి 19, ప్ర భాతవార్త :** విలేకర్లపై దాడులు చేయడం దారుణమని ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్, సిపిఎం, సిపిఐ నాయకులు నారాయ ణ స్వామి, షాకీర్‌లు అన్నారు. అనం తపురం జిల్లా రాప్తాదు నియోజకవ ర్గంలో జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసిపి నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఏపియుడబ్ల్యుజె జిల్లా కమిటీ పిలుపుమేరకు సోమవారం ఆలూరులో వివిధ ప్రజాసంఘాల నాయకులు భారీఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక, మీడియా విలేకర్లపై దాడులు చేయడం సరైంది కాదన్నారు. విలేకర్లు ఫోటోలు తీసి వార్తలు రాయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. రాప్తాదులో ఆంధ్రజ్యోతి విలేకరి కృష్ణపై దాడి చేసిన వైకాపా గూండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, భూపేష్, రామాంజనేయులు, జిల్లా నాయకులు స్వరూప్‌కుమార్, శ్రీధర్, తాలుక అధ్యక్షులు సురేష్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాజేష్, మండల అధ్యక్షులు బద్రి, తాలుక నాయకులు గోపాల్, యశోద కుమార్, భీమానాగ్, రామ్‌మోహన్, కిరణ్, గోవిందరాజులు, అంజి, ఉసేన్, రాజేష్, కన్న, వీరేష్ , ప్రైమ్9 గోపాల్, కురుకుంద గోపాల్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో ఫోటో జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య-ఏపియుడబ్ల్యూజె



**వెల్దుర్తి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల18న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులతో సిద్ధం సభ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సభలో కవరేజ్‌కై వెళ్లి ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టు శ్రీ క్రిష్ణపై అక్కడ కొందరు వైకాపా జెండాలతో అల్లరిమూకలు మూకుమ్మడిగా దాడి చేయడంతో అతను తీవ్రంగా గాయపడి వైద్యచికిత్సలు పొందుతున్నాడు. ఈ సంఘటనపై ఏపియుడబ్ల్యూజె వెల్దుర్తి మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి తహశీల్దార్ అనంతఆచారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు, మండల నాయకులు ఓమేంద్ర మాట్లాడుతూ ఏ పార్టీ సభలు, సమావేశాలు నిర్వహించిన వార్తలు సేకరించడం, ఫోటోలు, వీడియోలు తీయడం జర్నలిస్టు విధి అన్నారు. ఈ విధి నిర్వహాణలో భాగంగా కవరేజ్‌కై ఫోటోలు తీస్తున్న జర్నలిస్టుపై ఇలా సిఎం సభ జరుగుతుండగానే మూకుమ్మడిగా వైకాపా జెండాలు చేతపట్టుకొని దాడులు చేయడం విచారకరమన్నారు. యాజమాన్యంతో విభేదాలు ఉంటే మీరు మీరు చూసుకోవాలని సౌమ్యుడైన జర్నలిస్టును చావబాదడం హృదయవిదారకం అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టు రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె పత్తికొండ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రావు, మండల అధ్యక్షులు షేక్.అమీర్, నాయకులు మారెన్న, ఓమేంద్ర, రాజశేఖర్, దస్తు, రాజు, అంజి, హరి తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన వారిని శిక్షించాలి



**మద్దికెర, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా రాప్తాదులో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం బహిరంగ సభ కవరేజ్ కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై కొందరు అల్లరి మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని ఏపియుడబ్ల్యుజే, టిడిపి, సిపిఐ నాయకులు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి తదనంతరం తహశీల్దార్ రజాక్‌వలికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యుజే మండల అధ్యక్షులు వీరశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పత్రిక, మీడియా రంగానికి స్వేచ్ఛ కరువైందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సభలోనే సమాచారాన్ని సేకరించి ఫోటో తీసుకోవడానికి వచ్చిన వ్యక్తిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో ఉండే ప్రజలందరికి రక్షణ కవచంగా మా ప్రభుత్వం పనిచేస్తుందంటారు.. అయితే రాష్ట్ర ప్రజలలో విలేకర్లు ఒక భాగం కాదా వారికి ఎందుకు రక్షణ కొరవడిందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్, రమేష్, విజయ్, వెంకటేష్, వార్త చంద్ర, టిడిపి నాయకులు పెరవలి రామాంజనేయులు, తెలుగు యువత నాయకుడు చంద్రశేఖర్‌గౌడ్, వార్డుమెంబర్ లక్ష్మీనారాయణ, సోము, సిపిఐ నాగరాజు, వీరాంజనేయులు తదితరులున్నారు.

## విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ



**దేవనకొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్, ఎంపిటిసి విజయభాస్కర్‌గౌడ్ మండలంలోని తిప్పతలమర్రి గ్రామ పాఠశాల విద్యార్థి, విద్యార్థినీయులకు ఆట వస్తువులు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు మనకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యార్థి దశలో క్రీడల పట్ల ఆసక్తి వున్నవారు ఇప్పుడు ఉన్నతమైన క్రీడాకారులుగా రాణిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి సహాయం చేయడానికైనా మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజుగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేయడం అమానుషం



**తుగ్గలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా రాప్తాడు బహిరంగ సభలో న్యూస్ కవరేజ్‌కి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసిపి అల్లరి మూకలు దాడికి పాల్పడడం అమానుషమని సీనియర్ జర్నలిస్టులు నాగేంద్ర, ఇమాములు, టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్, బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, సిపిఎం మండల అధ్యక్షుడు శ్రీరాములు తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో సిద్ధం బహిరంగ సభలో జర్నలిస్టుపై జరిగిన దాడికి వ్యతిరేకంగా ధర్నాను నిర్వహించారు. జర్నలిస్టుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విజయ్, భార్గవ్, శేఖర్‌బాబు, హరిచంద్రరెడ్డి, మాధవ్, లక్ష్మణ్, రాంప్రసాద్, టిడిపి నాయకులు వల్లే వెంకటేష్, కృష్ణయ్య, మహేష్, జొన్నగిరి రవి, హోటల్ మల్లీ, డీలర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా అధిక ధరకు జొన్నలు కొనుగోలు



**హాలహర్వి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రైతులు పండించిన జొన్నలను బహిరంగ మార్కెట్ ధర కన్నా అధిక ధరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయాధికారి శివశంకర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో జొన్నల ధర చాలా తక్కువగా రూ.2500 నుండి రూ.2700లుగా ఉందని అయితే రాష్ట్రప్రభుత్వం జొన్నలకు అధిక మద్దతు ధర కల్పించి కొనుగోలు ధర రూ.3180లుగా నిర్ణయించి రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. జొన్నపంట వేసిన రైతులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. మండలంలోని రైతులందరు రబీ సీజన్‌లో వేసిన జొన్న పంటను మన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆర్‌బికెల దగ్గర, గన్ని బ్యాగ్స్ కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని వల్ల రైతులకు రవాణా ఖర్చుల భారం తగ్గుతుందన్నారు. మండలంలో దాదాపు 3800ఎకరాల్లో జొన్నపంట వేశారని కావున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో దాదాపు 1985క్వింటాళ్ల జొన్నలు, రైతుల దగ్గర కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

## ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి అమానుషం..



**ఆదోని, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణపై భౌతిక దాడి చేయడం అమానుషమని మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్ధం బహిరంగ సభ కవర్ చేస్తున్న కృష్ణపై వైసిపి నాయకులు, గూండాలు విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలూరు జయరాములు పాల్గొన్నారు.

## కాటసాని వల్లనే ముస్లీంల జీవితాల్లో వెలుగు



**కోవెలకుంట్ల, పిబ్రవరి 19, ప్రభాతవార్త :** కాటసాని రామిరెడ్డి వల్లనే ముస్లీంల జీవితాల్లో వెలుగు వచ్చిందని ముస్లీం మైనార్టి కార్యదర్శి అత్తర్‌జాహిద అన్నారు. సోమవారము కోవెలకుంట్ల పట్టణ శివారుల్లో నూతనంగా నిర్మించిన కమ్యునిటీ హాలు వద్ద ముస్లీం మత పెద్దలతో కలిసి జాహిద్ విలేకర్లతో మాట్లాడుతూ కోటి 20లక్షలతో నిర్మించిన కమ్యునిటీహాలును కానా, పినాకు ఉపయోగపడుతుందని అంటు ముస్లీంల మనోబావాలను బిసి జనార్దనరెడ్డి దెబ్బతీశారని అరోపించారు. 2014నుండి 2019 వరకు ముస్లీంల కోసం ఒక్కర పని అయిన చేశారు కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న ఒక్క షాదీఖానాను 2019 పడగొట్టి అటుతర్వాత పట్టించుకోలేదని అరోపించారు. కాటసాని మా కమ్యునిటీ కోసం కోటి 20లక్షలతో నిర్మాణము చేస్తే అది కానా పీనాకు పనికి వస్తుందని ముస్లీంల బావాలను దెబ్బతీశారని అరోపించారు. ప్రారంభము రోజునే ఇంకా 20శాతము పనులు పెడింగులో ఉన్నాయని చెప్పాడము జరిగింది వాటి కోసం జోడ్‌పి చైర్మన్ రూ 20లక్షలు మంజూరు చేస్తానని మాట ఇచ్చిరని మార్చి 15వ తేది నాటికి మొత్తం పనులు పూర్తి చేసి ముస్లీంలకు అప్పగించడము జరుగుతుందని వెలగటూరు సర ్పంచు యల్‌వి సుదాకరరెడ్డి చెప్పారు. ఈకార్యక్రమంలో అక్బరు భాష, అమీరు భాష, చాంద్ బాష మండల పార్టి అద్యక్షలు నాగార్జునరెడ్డి, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



**చాగలమర్రి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని బస వన్నకట్ట వీధికి చెందిన యూత్ సభ్యులు ఆవుల నరసింహ ప్రతాప్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. స్థానిక బసవన్నకట్ట వద్ద ఉన్న రామాలయం ఆవరణంలో ఛత్రపతి శివాజీ బ్యానర్‌కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం శివాజీ హిందు ధర్మం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొడ్ల ప్రవీణ్, డీఎం షరీఫ్, తేజ, నవీణ్, సురేంద్ర, శ్రీకాంత్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆర్థిక సహకారంతో టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో సోమవారం శీనయ్య కార్యాలయం నందు అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు జోలాపురం గ్రామానికి చెందిన రాజమ్మకు రూ.10వేలు, నంద్యాల పట్టణానికి చెందిన గౌస్ మొహిద్దీన్‌కు రూ.10వేలు, బనగానపల్లె పట్టణానికి చెందిన పఠాన్ హసన్‌ఖాన్‌కు రూ.10వేలు విలువచేసే చెక్కులను టంగుటూరి శీనయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ సహకారంతో కులాలకు, మతాలకు, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పేదలందరికి ఆర్థిక సహకారం అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య తెలియజేశారు. మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, టీచర్ నాగరాజు, లాయర్ నాగేంద్రారెడ్డి, తెలుగుదేశంపార్టీ మండల కోశాధికారి అబ్దుల్ ఖాదర్, యాగంటిపల్లె టపాల దస్తగిరి, సుధాకర్, కటికవానికుంట బాలరాజు, పసుపల షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన వైసిపి గూండాలను కఠినంగా శిక్షించాలి




**ఆదోని రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం బహిరంగ సభలో విలేకరిపై దాడి చేసిన వైసిపి గూండాలను కఠినంగా శిక్షించాలని టిడిపి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి అన్నారు. సోమవారం రాప్తాడులో ఆంధ్రజ్యోతి విలేకరి కృష్ణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ విలేకర్లు, టిడిపి, జనసేన, ప్రజా సంఘాల నాయకులు పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. విలేకర్లపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయన్నారు. అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతుందని తక్షణమే దాడి చేసిన వైసిపి గూండాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు, తెదేపా, జనసేన, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి పార్టీకి తీరనిలోటు

### - కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం - టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు కరణం రామారావు కుమారుడు కరణం రమేష్ మృతి చెందడం పార్టీకి తీరనిలోటని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. రమేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని కోరారు. కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరివెంట మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, సీనియర్ నాయకులు వ్యాసప్పస్వామి, అశోక్‌రెడ్డి, గురురాజశెట్టి, విజయరామిరెడ్డి, యోబు తదితరులు ఉన్నారు.

## కలంపై కక్ష..

### - నిరసనకు మద్దతు తెలిపిన ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు



**ఎమ్మిగనూరు క్రైం , ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సమాజంలో పలువురు అక్రమార్కులు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారు. వారు చేసే పనులు అక్రమార్జన, అన్యాయాలు వెలికి తీస్తే దాడులు చేయడం వారి నైజం. దేశాభివృద్ధికి మూలస్తంభాలలో ఒకటైన మీడియా వ్యవస్థ స్వేచ్ఛను కాలరాసే విధంగా పలు సందర్భాలలో అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు ప్రవరిస్తుండడం విచారకరం. అధికారం చేతిలో ఉంది కదా అని సహనం కోల్పోతూ తమ తప్పులను ఎత్తి చూపుతున్న పాత్రికేయులపై దాడులకు పాల్పడటం శోచనీయం. ఈ తరహాలోనే రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం కార్యక్రమంలో వార్త సేకరణ కోసం ఫోటోలు తీసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి జర్నలిస్టుపై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం జరిగింది. ఈ విషయంపై పాత్రికేయ సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల అధ్వర్యంలో దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగానే ఎమ్మిగనూరు ఏపిజేఎఫ్ శాశ్వత అధ్యక్షులు కెఎండి.ఫారుక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జాప్ అధ్యక్షులు అబ్దుల్ రజాక్ , ఏపియూడబ్యూజే తాలుకా అధ్యక్షులు బోయ శ్రీనివాసులు నాయుడు, ఏపియూడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకులు షబ్బీర్‌ల అధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ నందు దాదాపు గంటపాటు నిరసన వ్యక్తం చేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసుల జోక్యంతో చేసుకొని ధర్నాను విరమింప చేశారు. అనంతరం తహశీల్దార్ శేషా రెడ్డికి వినతి పత్రం అందచేసి జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అందుకు తహశీల్దార్ స్పందించి పై స్థాయి అధికారులకు నివేదిక పంపి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులకు జర్నలిస్టు సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు శంకర్, నరసప్ప, కురువ నాగరాజు, కెఎండి. నూర్ అహ్మద్, రాజశేఖర్, అబ్దుల్లా, ఈరన్న, లక్ష్మణ్ రెడ్డి, జిలాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పనితీరు మార్చుకోవాలి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారులు తమ పనితీరును మార్చుకోవాలంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్ల ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి నాగవేణి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నరంటూ మండల విద్యాధికారి అబ్దుల్ కలాంను హెచ్చరించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం నాడు-నేడు పథకం ద్వారా కోట్లాది రూపాయల పనులు చేపడుతూ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి కృషి చేస్తుంటే కిందిస్థాయిలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం ఎంతమాత్రం తగదని హెచ్చరించారు. మండలానికి ఇరువురు విద్యాధికారులను ఏర్పాటుచేసి ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచిస్తున్నా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఎంఈవో పై అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు గ్రామాల్లో తాగునీటి సమస్య పై ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితులు, తాగునీటి సమస్య గ్రామాల్లో ఉత్పన్నమవుతున్నా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నరంటూ ఆ శాఖ ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని వెంటనే తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు విధి నిర్వహణలో బాధ్యతయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చురకలు అంటించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించినటువంటి ప్రగతి నివేదికలను మండల సర్వసభ్య సమావేశంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గ్రామ సమస్యల పై సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సాయికృష్ణ, ఏవో జ్యోతి, ఏపీవో గంగన్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, పశువైద్యాధికారిణి డాక్టర్ పద్మావతి, వివిధ శాఖలకు సంబంధించినటువంటి అధికారులు, సిబ్బంది, సర్పంచ్‌లు మహేశ్వరరెడ్డి, ఈశ్వరయ్య, నారాయణరెడ్డి, కంబగిరిస్వామి, రామాంజనేయులు, ఎంపిటిసి పులి ప్రకాష్‌రెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## 2వ వార్డుకు చెందిన 30 కుటుంబాలు వైసీపీలో చేరిక



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన రెండవ వార్డు నుండి కరిముల్లా, జాకీర్ మరియు 30 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీ కౌన్సిలర్ షాధిక్ అధ్వర ్యంలో సోమవారం మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వీరందరిని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషిచేయాలని కోరారు. ఈసందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షమానికి ఆకర్షితులై వీరంతా వైసీపీ పార్టీలో చేరారన్నారు. కరుడుగట్టిన టిడిపి కార్యకర్తలుగా పనిచేసిన వీరంతా వైసీపీలోకి రావడం శుభపరిణామం అన్నారు. పార్టీ విజయానికి తమవంతు కృషిచేస్తామని శిల్పాకు హామి ఇచా ్చరు.

## బాలుడు కిడ్నాప్ కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో ఈనెల 15న జరిగిన బాలుని కిడ్నాప్ కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు అర్బన్ సిఐ రమేష్‌బాబు తెలిపారు. సోమవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లోని తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణం బోరుగుల బట్టీ వీధికి చెందిన భూపాల్ ,భూదేవిలు తమ అవసరం నిమిత్తం వెంకటలక్ష్మమ్మ వద్ద అప్పుతీసుకున్నారన్నారు. అప్పు చెల్లించడంలో విభేదాలు రావడంతో భూపాల్, భూదేవిలను భయపెట్టి డబ్బులు రాబట్టుకోవడానికి వెంకటలక్ష్మమ్మ సుధాకర్ సహాయంతో వారి కుమారుడు చక్రిని కిడ్నాప్ చేసి గొంతు నులిమి బి మఠం వద్ద లోయలోపడేశారన్నారు. బాలుని తల్లిదండ్రులు భూపాల్, భూదేవి ఫిర్యాదు మేరకు ముద్దాయిలను అరెస్టుచేసి కారును స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు.

## పెద్దమొత్తంలో కర్ణాటక మద్యం స్వాధీనం

### :-రూ.8 లక్షల మద్యం పట్టివేత :-ఏడుమందిపై కేసు నమోదు



**మాధవరం(మంత్రాలయం), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని కాచాపురం గ్రామంవద్ద పెద్దమొత్తంలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మంత్రాలయం మండలం కాచాపురం గ్రామానికి చెందిన బోయ ఈరన్న, రాజశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు మ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నామన్నారు. ట్రాక్టర్ వాహనంలో వాహనంలో తరలిస్తుండగా వీరివద్దనుండి సుమారు రూ. రూ.8.60 లక్షలు విలువచేసే 100 బాక్స ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకునా ్నమన్నారు. 9600 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యంతోపాటు ట్రాక్టర్‌ను సీజ్ చేశామన్నారు. ఐదుమంది వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

